This Question Paper contains 4 Printed Pages.

**02T(A)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

*Time : 2 hours 45 min.]* *[Maximum Marks : 40*

## Part-A

*Time : 2 hours 15 min.* *Marks : 30*

**సూచన :** మొదటి 15 ని॥లు ప్రశ్నపత్రం చదువండి. మిగతా 2 గం॥ల సమయంలో **Part-A** జవాబులు రాయండి.

**I. అవగాహన – ప్రతిస్పందన (చదువడం–అవగాహన చేసుకొని రాయడం)**

**(అ) కింది గద్యాన్ని చదివి దాని కింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5×1=5**

రావణుడు విభీషణుని మాటలకు క్రోధావేశాలకు లోనయ్యాడు. తీవ్రస్థాయిలో నిందించాడు. అన్న తండ్రితో సమానమని అతని నిందలను సహించాడు విభీషణుడు. కాని రావణుని అధర్మమార్గాన్ని మాత్రం సమర్థించలేదు. ధర్మం వీడిన రావణుని వీడడానికే విభీషణుడు నిర్ణయించుకున్నాడు. తన నలుగురు అనుచరులతో కలిసి రామలక్ష్మణులున్న చోటికి చేరాడు. శ్రీరాముడిని శరణు కోరాడు. రావణుని విషయాలన్నీ సంక్షిప్తంగా చెప్పాడు. అనుగ్రహించిన శ్రీరాముడు విభీషణునితో నేను రావణుని బంధుమిత్ర సమేతంగా హతమార్చి నిన్ను రాజును చేస్తానని చెప్పాడు. ఆ పనిలో తాను యథాశక్తి సహాయపడగలనని విభీషణుడు మాట ఇచ్చాడు. రాముడు విభీషణుడిని ఆలింగనం చేసుకున్నాడు. లక్ష్మణుడితో వెంటనే సముద్రజలం తెచ్చి లంకారాజుగా విభీషణుడిని పట్టాభిషిక్తుని చేయమన్నాడు. శ్రీరాముని ఆజ్ఞ వెంటనే ఆచరణ రూపం దాల్చింది. అందరూ ఆనందాన్ని ప్రకటించారు.

**ప్రశ్నలు :**

1. ఎవరు ధర్మమార్గమును విడిచిపెట్టారు?

2. రావణుని నిందలను విభీషణుడు ఎందుకు సహించాడు?

3. విభీషణుడు ఎవరితో కలిసి రామలక్ష్మణుల దగ్గరకు వెళ్ళాడు?

4. ఆచరణ రూపం దాల్చిన శ్రీరాముని ఆజ్ఞ ఏమిటి?

5. విభీషణునితో శ్రీరాముడు ఏమన్నాడు?

**(ఆ) కింది గద్యాన్ని చదువండి. 5 ప్రశ్నలు తయారు చేయండి.** **5×1=5**

'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అని మహాకవి గురజాడ ఏ సందర్భంలో అన్నాడో కానీ ఇప్పుడు మాత్రం మట్టి కూడా కనిపించని రీతిలో మనుషులు పెరిగిపోతున్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలలో చైనా మొదటి స్థానంలో ఉండగా ఇండియా రెండవ స్థానంలో ఉన్నది. తిలక్ అనే కవి 'అమెరికాలో డాలర్ల పంట, ఇండియాలో పిల్లల పంట' అని వ్యంగ్యంగా అన్నాడు. పూర్వపురోజుల్లో ఎక్కువ మంది సంతానం కలిగి ఉండడం సౌభాగ్యంగా భావించేవారు. అట్లాగే సంతానంలో కొడుకు తప్పనిసరిగా ఉండాలనే భావన, కోరికలు కూడా జనాభాను పెంచుతున్నాయి. వీటికి తోడు ఆయా కులాల, మతాల విశ్వాసాలు, బాల్య వివాహాలు, నిరక్షరాస్యత వంటివి కూడా జనాభా పెరగడానికి కారణాలవుతున్నాయి.. ఇదే కాకుండా అనేక కారణాల వల్ల ఇతర దేశాల నుండి అక్రమంగా వలసవచ్చే వారితో కూడా జనాభా పెరుగుతున్నది. జనాభా పెరగడం వల్ల మంచి కన్నా చెడే ఎక్కువ జరుగుతుంది. ఆహార కొరత, నీటి సమస్య, వసతి సమస్య, నిరుద్యోగ సమస్యలతో పాటు కాలుష్యం పెరిగి అనారోగ్య సమస్యలు తీవ్రమవుతాయి. ప్రభుత్వ పథకాలు అందరికీ చేరవు. అశాంతి, అభద్రత, ఆందోళనలు పెరిగి దోపిడీకి దారితీస్తాయి. హింసకు తావునిస్తాయి. చివరకు దేశ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం కూడా ఏర్పడవచ్చు. అందుకే జనాభాను నియంత్రించాలి. అందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు మరియు దేశంలో చదువుకున్న ప్రతి ఒక్కరూ సమాజంలో చైతన్యం తీసుకురావాలి.

**ప్రశ్నలు :**

6.

7.

8.

9.

10.

**(ఇ) కింది పద్యాల్లో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి.** 1×5=5

11. కులమున్ రాజ్యముఁదేజమున్ నిలుపు మీ కుబ్జుండు విశ్వంభరుం
డలఁతిం బోఁడు త్రివిక్రమ స్ఫురణ వాఁడై నిండు బ్రహ్మాండముం
గలఁడే మాన్ప నొకండు? నా పలుకు లా కర్ణింపు కర్ణంబులన్
వలదీ దానము గీనముం; బనుపుమా వర్ణిన్ పదాన్యోత్తమా!

**లేదా**

అనవుడు నల్ల నవ్వి కమలానన యిట్లను లెస్సగాక, యో
మునివర! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థుని కృపపేర్మి నెందఱ తిథుల్ చనుదెంచినఁ గామధేనువుం
బనిగొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్.

**(ఈ) కింది పద్యాన్ని చదువండి. దాని కింద ఇచ్చిన వాక్యాలలో తప్పు (×), ఒప్పు (√) లను గుర్తించండి.రాయండి.** 5×1=5

ఎప్పుడు దప్పులు వెదకెడు
నప్పురుషుని గొల్వగూడదది యెట్లన్నన్
సర్పంబు పడగ నీడను
గప్ప వసించు విధంబు గదరా సుమతీ

12. తప్పులు వెతికే వారిని కొల్వరాదు.

13. ఈ పద్యము వసుమతీ శతకం లోనిది.

14. తప్పులు వెతికి ఇతరులను బాధించరాదు.

15. కప్ప నీడలో పాము ఉన్నది.

16. తప్పులు వెతికే పురుషుడు పాములాంటి వాడు.

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (సృజనాత్మకత)** **2×5=10**

**కింది ప్రశ్నలలో రెండింటికి జవాబులు రాయండి.**

**17.** నగరం విస్తరణ – సౌకర్యాలు – వలసలు – కాలుష్యం – ప్రజల జీవనం – సమస్యలు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని నగరం మాట్లాడుతున్నట్లు 'నగరం ఆత్మకథ' ను రాయండి.

**18.** మన రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలైన చార్మినార్, గోల్కొండ ........ లాంటి పురాతన కట్టడాలను రక్షించుకోవల్సిన అవసరం ఉందని ఇద్దరి మిత్రుల మధ్య జరిగే చర్చను సంభాషణ రూపంలో రాయండి.

**19.** సమాజంలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించుటకు కృషి చేస్తున్న శతక కవులను అభినందిస్తూ వ్యాసం రాయండి.

---

**02T(B)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

***Time : 2 hours 45 min.]*** ***[Maximum Marks : 40***

## Part-B

***Time : 30 minutes*** ***Marks : 10***

**సూచనలు :**

1. సరైన సమాధానాలను A/B/C/D లతో ఈ ప్రశ్నపత్రంలోనే నిర్దేశించిన బ్రాకెట్లలో రాయండి.
2. **'Part-B'** పూర్తిచేసిన తరువాత **'Part-A'** జవాబుపత్రంతో జతచేయండి.

**భాషాంశాలు (వ్యాకరణం)** $20\times\frac{1}{2}=10$

**1.** ఇక్కాలము – ఏ సంధి [ ]

(A) సవర్ణదీర్ఘ సంధి

(B) ఇత్త్వ సంధి

(C) త్రిక సంధి

(D) అత్త్వ సంధి

**2.** 'ఐ, ఔ' లను .......... అంటారు. [ ]

(A) గుణములు

(B) త్రికములు

(C) సవర్ణములు

(D) వృద్ధులు

**3.** కింది వాటిలో రుగాగమ సంధి కానిది. [ ]

(A) పరికరాలు

(B) ధీరురాలు

(C) సమర్థురాలు

(D) ఉపాధ్యాయురాలు

4. సత్యోక్తి ..... ఈ పదాన్ని విడదీసి రాస్తే ..... [ ]

(A) సత్య + ఓక్తి
(B) సతయ + ఉక్తి
(C) సత్య + ఉక్తి
(D) సత + యోక్తి

5. కొత్త బాట – విగ్రహ వాక్యం [ ]

(A) కొత్త వలన బాట
(B) కొత్త మరియు బాట
(C) కొత్త చేత బాట
(D) కొత్తదైన బాట

6. పద్మనాభుడు – ఏ సమాసం [ ]

(A) సప్తమీ తత్పురుషం
(B) బహువ్రీహి
(C) రూపకం
(D) ఏదీకాదు

7. ద్వంద్వ సమాసానికి ఉదాహరణ [ ]

(A) బాల్యమిత్రులు
(B) సంస్కృతాంధ్రములు
(C) చతుర్వేదములు
(D) సప్తస్వరాలు

8. అన్య పదార్థ ప్రాధాన్యం కలది [ ]

(A) కర్మధారయం
(B) తత్పురుషం
(C) ద్వంద్వం
(D) బహువ్రీహి

9. ప్రతి పాదంలో 1 సూర్యగణం, 2 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు వరుసగా ఉండే పద్యం [ ]

(A) ఆటవెలది
(B) తేటగీతి
(C) సీసము
(D) మత్తేభం

**10.** కింది వాటిలో 'త' గణం ..... [ ]

(A) పార్వతి (B) శ్రీరామా

(C) సత్యంబు (D) పురాణం

**11.** శార్దూల పద్యపాదాన్ని గుర్తించండి. [ ]

(A) దాన పరోపకార గుణ ధన్యత చిత్తములోన నెప్పుడున్

(B) పరధనముల్ హరించి పరభామల నంటి పరాన్నమబ్బినన్

(C) వన సంరంభము పెంచి దేశ జననీ ప్రాశస్త్యమున్ పంచునో

(D) రాజుల్ మత్తులు వారిసేవ నరక ప్రాయంబు వారిచ్చు నం

**12.** 'చంపకమాల' పద్యంలో వచ్చే గణాలు [ ]

(A) స భ ర న మ య వ

(B) భ ర న భ భ ర వ

(C) న జ భ జ జ జ ర

(D) మ స జ స త త గ

**13.** భేదం ఉన్నా లేనట్లుగా చెప్పడం (అభేధం) ...... [ ]

(A) ఉపమాలంకారం (B) రూపకాలంకారం

(C) అతిశయోక్తి (D) స్వభావోక్తి

**14.** హల్లుల జంట అర్థభేదంతో వెంటవెంటనే రావడం [ ]

(A) వృత్త్యనుప్రాసం (B) లాటానుప్రాసం

(C) ఛేకానుప్రాసం (D) యమకం

**15.** 'మిత్రుడు పుస్తకం వలె మంచిని బోధిస్తాడు.'

ఈ వాక్యంలోని అలంకారం [ ]

(A) ఉత్ప్రేక్ష (B) రూపక

(C) స్వభావోక్తి (D) ఉపమ

16. వృత్త్యనుప్రాసాలంకారానికి ఉదాహరణ [ ]

(A) కాంతి వార్ధులు నిండించిరి వీరు వీరులు

(B) భేరికాడాండ డడాండడాండ నినదంబులజాండము నిండ

(C) భూతలమెల్ల నొక్కమొగి బొబ్బలు పెట్టినయట్లు తోచె

(D) పేవ్‌మెంట్లపై విరబూసిన కాన్వెంటు పువ్వుల సందడి

17. నెల్లూరి కేశవస్వామి చార్మినారు కథలు రాశాడు – ఏ వాక్యం? [ ]

(A) ఆశ్చర్యార్థకం
(B) కర్మణి వాక్యం
(C) కర్తరి వాక్యం
(D) సంశ్లిష్ట వాక్యం

18. కింది వాటిలో సంయుక్త వాక్యం [ ]

(A) వ్యాసుడు ఇల్లిల్లూ తిరిగాడు. ఎవరూ భిక్ష వేయలేదు.

(B) వ్యాసుడు ఇల్లిల్లూ తిరగడం వల్ల ఎవరూ భిక్ష వేయలేదు.

(C) వ్యాసుడు ఇల్లిల్లూ తిరిగాడు అందుకని ఎవరూ భిక్ష వేయలేదు.

(D) వ్యాసుడు ఇల్లిల్లూ తిరిగాడు కానీ ఎవరూ భిక్ష వేయలేదు.

19. "నా కవితను ప్రత్యేక వ్యక్తులు పసందు చేస్తున్నారు." అని కవి అన్నాడు.
– ఇది ఏ కథనం? [ ]

(A) పరోక్ష కథనం
(B) ప్రత్యక్ష కథనం
(C) కథాకథనం
(D) అనువాద కథనం

20. ఇబ్రహీం కుతుబ్‌షా పంద్రెండు భిక్షా గృహములు నిర్మించెను.
దీనిని వ్యవహారిక భాషలోకి మారుస్తే ....... [ ]

(A) ఇబ్రహీం కుతుబ్‌షా పన్నెండు భిక్షాగృహాలు నిర్మించాడు.

(B) పన్నెండు భిక్షా గృహంబులను ఇబ్రహీం కుతుబ్‌షా నిర్మించియున్నాడు.

(C) ఇబ్రహీం కుతుబ్‌షా పంద్రెండు భిక్షాగృహములు నిర్మించాడు.

(D) పంద్రెండు భిక్షాగృహములు నిర్మించెను ఇబ్రహీం కుతుబ్‌షా.

---